AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.04/2025/SP/TS** **Date: 21-01-2025**

ఆత్మీయ జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

ఆత్మీయ రాష్ట్ర సమన్వయకర్తలకు, జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులకు, సమితి కన్వీనర్లకు మరియు సేవాదళ్ సభ్యులకు తెలియజేయునది ఏమనగా స్వామివారి శతజయంతి (100 వ జన్మదిన) కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి సేవలు (PS) పి.ఎస్ వారి అవసరం పెరిగిన కారణంగా ప్రతి ఒక్క జిల్లా నుండి ముగ్గురు సేవాదళ్ సభ్యులకు తక్కువ కాకుండా ఎంపిక చేసి ఈ యొక్క ప్రశాంతి సేవలకు (PS) పంపగలరు.

వీరి యొక్క వివరములను పేరు, సమితి, జిల్లా, పుట్టిన తేదీ, విద్యార్హతలు, వారికి వచ్చిన భాషలు మరియు మొబైల్ నెంబర్ ను రాష్ట్ర పి.ఎస్ ఆక్టివిటీ ఇంచార్జ్ (జె.నాగరాజు మొబైల్ నెంబర్ 9491144128) కి తెలియజేయగలరు.

కొత్తవారు మరియు అనర్హులుగా ప్రకటించినటువంటి పి.ఎస్ సభ్యులకు పుట్టపర్తికి ప్రశాంతి సర్వీస్ డ్యూటీకి ఎప్పుడు వెళ్లాలి అనేది వారిని సంప్రదించి ఆ యొక్క డ్యూటీ తేదీలను నిర్ణయించడం జరుగుతుంది. ఎందువలన అనగా వారు ప్రతి సంవత్సరము అదే తేదీలలో పి.ఎస్ డ్యూటీకి రావలసి ఉంటుంది కాబట్టి.

**ప్రశాంతి నిలయము సేవలో (PS) కొత్తగా చేరుటకు కావలసిన అర్హతలు ఈ క్రింద విధముగా ఉన్నవి:**

1. ఈ సేవాదళ్ సభ్యులు రెండు లేక మూడు సార్లు ప్రశాంతి నిలయంలో సేవలు చేసినవారై ఉండవలెను.
2. ఈ సేవాదళ్ సభ్యుల వయస్సు 25 సంవత్సరముల నుండి 55 సంవత్సరములకు లోబడినవారై ఉండవలెను.
3. కనీస విద్యార్హత పదవ తరగతి వరకు చదివి ఉండవలెను.
4. ఆరోగ్యము, శరీర దారుఢ్యం (ఫిజికల్ ఫిట్నెస్) కలిగిన వారై ఉండవలెను.
5. ఇంతకుముందు ఈ PS సేవలలో పాల్గొని రెండు సంవత్సరములు పైబడి ఈ సేవకు రాకపోవడం వలన అనర్హులుగా ప్రకటించినటువంటి పి.ఎస్ సభ్యులకు మరొకసారి ఈ సేవలో చేరుటకుగాను వయస్సు 65

సంవత్సరం వరకు పొడిగించబడినది. వీరిలో **60** సంవత్సరముల పైబడిన వారు డాక్టరు వద్ద నుంచి ఫిట్నెస్ సర్టిఫికెట్ మరియు స్టేట్ పి.ఎస్ ఇంచార్జ్ ద్వారా మరల ఈ సేవలలో పాల్గొనవచ్చును.

6. వీరికి కేటాయించిన **10** రోజుల డ్యూటీ సమయంలో ఒకరోజు ముందుగా **PS** ఆఫీసులో రిపోర్ట్ చేయవలెను, పదిరోజుల డ్యూటీ తదుపరి ఒకరోజు ఉండే విధముగా రావలెను.
7. ప్రశాంతి నిలయం **PS** సేవలలో పాల్గొనుటకు పుట్టపర్తి వచ్చిన వారికి ప్రత్యేకమైన వసతి సదుపాయము మరియు భోజన సదుపాయము ఉచితముగా ఏర్పాటు చేయబడినది.

ప్రశాంతి సర్వీస్ (PS )ప్రస్తుతం ఉన్న యాక్టివ్ సభ్యులకు, డిస్-క్వాలిఫైడ్ సభ్యులకు మరియు కొత్తగా ప్రశాంతి సర్వీసులో చేరదలిచిన సేవాదళ్ సభ్యులకు సాధనా శిబిరం ఫిబ్రవరి **2**వ తేదీన ఖమ్మం పట్టణములో, సత్యసాయి మందిరము శ్రీనివాస నగర్ నందు జరుపుటకు నిర్ణయించడం జరిగినది.

కావున ఈ సాధనా శిబిరానికి రాష్ట్ర/జిల్లా పదాధికారులు, జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులు, సమితి కన్వీనర్లు మీ జిల్లా/ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న యాక్టివ్ మరియు డిస్-క్వాలిఫైడ్ సభ్యులకు మరియు కొత్తగా ప్రశాంతి సర్వీస్ పిఎస్ లో చేరదలిచిన సేవాదళ్ సభ్యులకు వారిని ఈ కార్యక్రమంలో పాల్గొనునట్లుగా తోడ్పడి భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాను.

ఈ సాధనా శిబిరంలో పాల్గొనబోవు **PS** యాక్టివ్ మరియు డిస్-క్వాలిఫైడ్ సభ్యులకు మరియు కొత్తగా ప్రశాంతి సర్వీస్ **PS** లో చేరదలిచిన సేవాదళ్ సభ్యులు జనవరి **29**వ తేదీ లోపు రాష్ట్ర ప్రశాంతి సర్వీస్ **(PS)** సమన్వయకర్త శ్రీ **J.**నాగరాజు ( సెల్ నెంబర్ **9491144128)** కు పంపగలరు. తదనుగుణంగా ఖమ్మం మందిరంలో ఏర్పాటు చేయబడును.

స్వామివారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ సేవలలో పాల్గొని స్వామివారి యొక్క అనుగ్రహ ఆశీస్సులు పొందగలరని కోరుకుంటున్నాను.

గమనిక:- ఖమ్మం పట్టణములో మందిరము ప్రదేశ వివరముల గురించి సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు : ఆలస్యం నరసింహారావుగారు **9848524756**, శ్రీనివాసరాజుగారు **9848454535**

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు